గోతులమయంగా శతకంపట్టు-దాలిగుమ్మడి రోడ్డు

విశాలాంధ్ర-హుకుంపేట : హుకుంపేట పంచాయతీ కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శతకం పట్టునుండి దాలిగుమ్మడి వెళ్లే రోడ్డు గోతులమయంగా ఏర్పడి రోడ్డు అద్వానంగా తయారయింది ని దీంతో స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ వాహనదారులు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మత్తు పనులు చేప ట్టారు.ఆమె దగ్గరుండి ఏర్పడిన గోతులకు కంకర, బూడిద వేయించి గోతులను పూడ్చారు. ఈ విషయం తెలుసుకున్న వానసోదకులు, స్థానికులు సర్పంచ్ సేవలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నూకరాజు, గ్రామస్తులు వెంకట్,లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా షణ్ముఖరావు బాధ్యతలు

విశాలాంధ్ర-జి.మాడుగుల : పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన షణ్ముఖరావును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. వంతల కొండలరావు టిడిపి మండల అధ్యక్షులు, కిముడు కళ్యాణం.మండల ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా వారు నూతన. ఎస్సై కి.సాలువ కప్పి స్వాగతం పలికార ఈ కార్యక్రమంలో, లొంబూరు అప్పలరాజు ఎంపీటీసీ, కిడారి బీమ్ బాబు మాజీ సర్పంచ్, గెమ్మెలి కొండ బాబు, గసాడి. రెడ్డిబాబు సీనియర్ నాయకులు, ఆర్ కొండబాబు, ఏం. చిన్న, బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

26న కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని గుంటగన్నెల పంచాయతీ లక్క గ్రామంలో ఈనెల 26న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మానవ హక్కుల నేరనిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె.క్రిష్ణ కుమారి తెలిపారు. విశాఖ నగరం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వైద్య నిపుణులు పాల్గొని కంటి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. కంటి పరీక్షలు చేయించుకునే ప్రతిఒక్క ఆధార్‌కార్డు నకలులతో హాజరు కావాలన్నారు. దుంబ్రిగుడ పీహెచ్సి వైద్యాధికారి రాంబాబు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం రింతడా పంచాయతీ దుచ్చరపాలెం, రింతడా గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని ఎంపీపీ బోయని కుమారి, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ, కూటమి నాయకుడు ముక్కల రమేష్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఎ డి కె జాహ్నవి శాస్త్రవేత్త, డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా వస్తున్న పథకాలు, రైతులకు పనిముట్లు యంత్రాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందన్నారు. సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు తో వ్యవసాయం చేయటం వల్ల భూమి సారం పెరిగి పంటలు అధిక దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. శాస్త్రవేత్త హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులు తెగుళ్ల మరియు పురుగులు నివారణ చర్యలు వివరించారు. వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ పశు పోషణ మరియు జాగ్రత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, వై సర్పంచు మడపల సోమేశ్ కుమార్, పసుపులేటి రామకృష్ణ, మొక్కల రమేష్ మండల టిడిపి అధ్యక్షుడు, బొబ్బిలి వెంకట్రావు నాదెల పాండురాజ్, కూటమి నాయకులు ,వ్యవసాయ శాఖ సచివాలయం సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు కూరగాయలు, విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-చింతూరు : మండలంలోని వరద బాధితులకు సాపిడ్ సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ మంగళవారం బరకాలు, కూరగాయ విత్తనాలు, సోలార్ లైట్లు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఏదిగినపుడే జరిగినప్పుడే నిజమైన గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంగళవారం సంస్థ ఆవరణంలో ఆ సంస్థ రామన్నపాలెం, పాలగూడెం, చింతూరు, కన్నాపురం, మల్లెతోట, నరసింగపేట మామిల్లగూడెం, గ్రామాలలోని రైతులకు పంపిణీ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మీరా ఖాదర్ కోరారు. అందేరి హై లైఫ్ శిరీష బ్రాండ్ సహకారంతో సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఊర్మి దాస్, లక్ష్మి, మేరీ, కోఆర్డినేటర్ అహ్మద్ అలీ మహిళలు, రైతులు పాల్గొన్నారు

చింతపల్లి ఎంపీడీవో ఆశాజ్యోతి బదిలీ

విశాలాంధ్ర -చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వివిధ శాఖల అధికారులను బదిలీ చేస్తున్న నేపథ్యంలో చింతపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న పి.ఆశాజ్యోతిని అల్లూరి జిల్లా పాడేరు మండల ఎంపిడిఓగా ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థానంలో ప్రేమ్ సాగర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన త్వరలోనే ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పాడేరు : ప్రపంచ హృదయ దినోత్సవంను పురస్కరించుకొని అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రోహిణి పాటిల్, సోహ అలీ ఖాన్ ఇతర వక్తలు మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో బాదం వంటి గుండె-ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చడం ఉత్తమమన్నారు. గుండె జబ్బులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో బాదం ఒక శక్తివంతమైన తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం పొటాషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో హృదయానికి ప్రయోజనాన్ని బాదం అందిస్తుందన్నారు. కొన్ని బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. చక్కటి సమతుల్య ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరమైన అలవాటుగా చెప్పవచ్చునని వివరించారు.

అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయండి : కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ అధికారులతో ప్రత్యక్షంగాను, రంపచోడవరం, చింతూరు డివిజన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్సును పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించిన వంద రోజులలో పూర్తి చేయవలసిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మల్టీ పర్పస్ భవనాలు, జన్ మన్ పథకంలో మంజూరు చేసిన పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. భవన నిర్మాణాలు, గోకుల షెడ్డులు, బర్త్ వెయిటింగ్ హాల్సు, సిసిడిపి పనులన్నింటికి నిధులు వస్తాయని జాప్యం లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ పాడేరు డివిజన్కు ఏడు బర్త్ వెయిటింగ్ హాల్సు, అరకు వ్యాలీ డివిజన్కు ఏడు మంజూరు చేసామని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 170 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 45 పనులు పూర్తి చేసారని మిగిలిన పనులు నవంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. 72 బిటి రోడ్లలో 14 పూర్తి చేసారని మిగిలిన రోడ్డు పనులు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పిఐయు విభాగంలో 28కి 6 పనులు పూర్తయ్యాయని అన్నారు. 22 సిసి రోడ్లకు 12 పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రహదారులు భవనాల శాఖకు రూ.138 లక్షలతో 26 పనులు అప్పగించడం జరిగిందన్నారు. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఎన్‌యంఐకి 146 పనులు మంజూరు చేయడం జరిగిందని మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల ప్రతి స్పందన సేకరణ స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్-24 లక్ష్య సాధన కోసం ప్రతీ ఒక్కరు భాగ స్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తోందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేడం ద్వారా స్వర్ణాంధ్రా ఏ 2047 ద్వారా ప్రజల ప్రతిస్పందన తెలుసుకోవాలన్నారు.

విద్యార్థుల వరస మరణాలపై రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు పట్టవా?

- తక్షణమే ప్రిన్సిపాల్‌ని, వార్డెన్‌ని సస్పెండ్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి నాయకులు

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఎస్ఎన్ న్యూస్ పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని వరస మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు పట్టించకపోవడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వి.కృష్ణ ఒక ప్రకటనలో విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొద్ది రోజులు నుండి విద్యార్థిని జ్వరాలతో బాధపడుతూ మెరుగైన చికిత్స నిమిత్తం పూజారి లక్ష్మీప్రియ ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపిసి గ్రూపు అనే విద్యార్థిని విశాఖ కేజీహెచ్‌లో చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్ళగా అక్కడ వైద్యం పొందుతూ ఈరోజు తెల్లవారుజాము రెండు గంటల సమయంలో చనిపోవడం జరిగింది ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్న గిరిజన పేద విద్యార్థిని ఏడాది నుండి ఏడాది వరకు వరుస విద్యార్థిని చనిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడికల్ క్యాంపులో నిర్వహించాలి అనేక ఉద్యమాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వారు ధ్వజ మెత్తారు. విద్యార్థిని చనిపోయిన చోట అధికారులుచేతులు దులుపుకోవడం కోసం నామమాత్రమా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు విద్యార్థిని మరణాలు ఆర్టికట్టిందుకు అదేవిధంగా విద్యార్థిని రోగాల భారిన పడకుండా ఉండేందుకు అధికారులు ప్రభుత్వం చోవర ఉంటే ఎన్ని మరణాలు కాదని ఇప్పటికే 60 మంది విద్యార్థిని పైగా చనిపోయినా కూడా ఎందుకు చనిపోతున్నారు కనీసం వాటి మీద పరిశీలించకపోవడం అంతకన్నా దుర్మార్గం ఇంకా ఇంకా ఉంటుందని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని. మరియు ప్రతి రెండు రెండో రెండు వారాలకు ఒకసారి మెడికల్ క్యాంపులో నిర్వహించాలి. విద్యార్థిని మరణాలు ఆర్టికట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చనిపోయిన విద్యార్థిని పూజారి లక్ష్మీ ప్రియ ఇంటర్మీడియట్ ఫస్ట్ బైపిసి వారి కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆ కుటుంబానికి ఆదుకోవాలని వారి ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గొల్లూరి తనీష్ విజయ్ విజయ్ డి హరిత కే అనురాధ టీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనంతగిరి : ఈనెల 30న పాడేరు లో జరిగే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా జయప్రదం చేయండంటూ సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మంగళవారం విద్యుత్ ఆర్ డబ్ల్యు ఎస్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల ను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చెయలని డిమాండ్ చేశారు. ఈనెల 30న పాడేరులో జరిగే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉద్యోగాలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

పిఎంశ్రీ పథకానికి జిల్లాలోని 19 పాఠశాలల ఎంపిక : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ) పథకానికి జిల్లా నుండి 19 పాఠశాలలు ఎంపిక అయినట్లు జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టరు మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిఎంశ్రీ పథకానికి జిల్లా నుండి 19 పాఠశాలలు అర్హత సాధించాయని, అందులో 2 ప్రాథమిక పాఠశాలలు, 17 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈపాఠశాలలలో జాతీయ విద్యా విధానం అమలులో ఉంటుందన్నారు. ఈపథకం 2022-23 నుండి 2026-27 వరకు అయిదు సంవత్సరాలు అమలు జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 40 సూచనల ద్వారా ఈ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు కృషి చేయడం జరుగుతుంద న్నారు. 19 పాఠశాలలలో మౌళిక సదుపాయాలు కల్పనకుగాను అవసరమైన నిదులను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈపథకం ద్వారా అందజేసే నిధులతో పాఠశాలలలో ప్రయోగశాలలు, విద్యార్దులకు అవసరమైన సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, డిజిటల్ పద్ధతిలో బోధన తదితర సౌకర్యాలు కల్పించు కోవచ్చునని తెలిపారు. సాంకేతిక విద్య బోధన, బోధనలో ఆదునాత్మక విధానాలు బోధించడం, సృజనాత్మక శక్తిని పెంచడం ,మౌలిక వసతులు కల్పించడం పాఠశాలలో అన్ని రకాల సదుపా యాలు కల్పించడం, త్రాగునీరు, విశాలమైన మైదానం, ప్రత్యేక అవసరాలు పిల్లలకు కావలసిన సౌకర్యాలు,ఇంటర్నెట్,ఇన్స్టాగ్రం, సోషల్ మీడియా ఇతర సాంకేతిక పరిజ్ఞానం కూడా ఏర్పాటు చేయడం ప్రధాని లక్ష్యం అన్నారు. ఉపాధ్యాయు లకు అవసరమైన శిక్షణ అందించడం జరుగు తుందని తెలిపారు. పిఎంశ్రీ పాఠశాలలో ఇప్పటికే వెబ్ సైట్లు, సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు ఏర్పాటు చేశామని చెప్పారు. పీఎంశ్రీ పథకం క్రింద 14 పాఠశాలలకు క్రీడ మైదానాలకు, ఐదు పాఠశాలలకు అటల్ టింకరింగ్ లాబ్ లకు నిధులు కూడామంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇదిలా ఉండగా పాఠశాలల్లో బంగారు భవిత కార్యక్రమంను ఏర్పాటు చేస్తున్నామని, దీనిద్వారా విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలకు సంబంధించి పూర్తి సమాచారంతో రిపోర్టులను రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. అందులో విద్యార్థుల విద్యకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టుతో పాటు, వారి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతినెల రక్తహీనతకు సంబంధించిన పరీక్షలు నిర్వహించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సంబంధించిన సమాచార వద్ద దీనిలో క్రోడీకరించడం జరుగు తుందన్నారు. మైస్కూలు మైప్రైడ్ ప్లస్ కార్యక్రమం ద్వారా ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు, విద్యాప్రమాణాలు పెంచే విధంగా విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, పిఎంయు నోడల్ అధికారి పున్నపు లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ను విడుదల చేశారు.

మున్సిపల్ కమిషనర్‌గా శాంతకుమారి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా సిహెచ్ శాంతి కుమారుని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మున్సిపాలిటీలో కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కోన శ్రీనివాస్‌కు ఏపీ సెక్రటేరియట్ కు బదిలీ చేశారు. అలాగే ఇక్కడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కిరణ్ కుమార్‌కు బదిలీ అయింది. ఆయన స్థానంలో జీవీఎంసీ నుంచి జి శ్రీనివాసరాజు బదిలీపై రానున్నారు. మేనేజర్‌గా నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయం నుంచి జి లక్ష్మి విధుల్లో చేరారు. అసిస్టెంట్ ఇంజనీర్ జి ఆనంద్‌కు బదిలీ జరగగా ఆయన స్థానంలో జీవీఎంసీ నుంచి కే అప్పారావు రానున్నారు. పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పి కనకారావుకు జీవీఎంసీకి బదిలీ జరగగా ఆయన స్థానంలో జీవీఎంసీ నుంచి పి ప్రమీల రాణి రానున్నారు.సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళికి బొబ్బిలి పురపాలక సంఘానికి బదిలీ జరగగా ఆయన స్థానంలో సాలూరు పురపాలక సంఘం నుంచి కెవిపి రాజు ఇక్కడ విధుల్లో చేరారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసిన సత్య సాయి కిషోర్, నాగ వెంకట కిరణ్, చక్రవర్తి లకు బదిలీ కాగా వారి స్థానంలోకి పి శ్యామల, బి ఈశ్వరరావు కే త్రినాధరావులు జాయిన్ అయ్యారు.జూనియర్ అసిస్టెంట్ లుగా బదిలీపై వెళ్లిన వి.విజయ గౌరీ, పి నారాయణ రావు స్థానంలో బి.కుమార్ ఎల్ మహేష్ జాయిన్ అయ్యారు. అలాగే ఈ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన యామల.సత్యవతి, జూనియర్ అకౌంటెంట్లు జె. శంకరరావు, కె రాంగోపాల్ కు బదిలీ జరిగింది.ఈ బదిలీలలో కమిషనర్, మేనేజర్, టి.పీ.ఓ స్థానాలలోకి మహిళలే కొత్తగా ఈ మున్సిపాలిటీ రావడం కొసమెరుపు.

1324 లీటర్ల నాటు సారా ధ్వంసం

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ సబ్ డివిజినల్ పోలీస్ అధికారి ఎం . రాంబాబు మరియు పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి పర్యవేక్షణలో సీతంపేట పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరంలో అక్రమంగా తరలించిన 36 సారా కేసులలో సీతంపేట మరియు దోనుబాయి పోలీస్ స్టేషన్ లలో సీజ్ చేసినటువంటి 1324.75 లీటర్ల నాటుసారాను మధ్యవర్తుల సమక్షంలో ఈ దినం నిర్వీర్యం చేయబడింది అని సీతంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో వీఆర్వో సుబ్బారావు, పోలీసులు పాల్గొన్నారు.

కృష్ణరాయపురం సర్పంచ్ రూ.10వేలు విరాళం అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కృష్ణరాయపురం సర్పంచ్ గుణుపూరు అన్నము నాయుడు విజయవాడ వరద బాధితులకు సహాయార్థం రూ. 10వేల నగదును ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్రకు మంగళవారం అంద జేశారు. ఈకార్యక్రమంలో కృష్ణరాయపురం గ్రామ నాయకులతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పెంట సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.పట్టణంలో గల కొత్తవలస కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో ఆర్ ఎం ఎస్ ఏ నిధులు రూ. 40.20 లక్షలతో నిర్మించిన అదనపు నూతన భవనాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి జరగాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పగడాలమ్మ, మున్సిపల్ కమిషనర్ కే.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గొట్టపు వెంకటనాయుడు,8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, స్కూల్ కమిటీ చైర్మన్ శెట్టి నీలిమ, ప్రజానాట్ ఉపాధ్యాయులు వై.అప్పలనాయుడు, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌లో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-మక్కువ :మండలంలో కన్నంపేట ఒకటి అంగన్వాడీ సెంటర్‌లో పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ పీడీ ఎం.ఎన్.రాణి అధ్యక్షతన శ్రీమంతాలు జరిపించడం జరిగింది. అలాగే పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత, అవశ్యకత కోసం గర్భిణీ, బాలింతలకి తెలియజేయడం జరిగింది. అలాగే వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కోసం అవగాహన కలిగించడం జరిగింది. ఈకార్య క్రమంలో ఐసిడిఎస్ పీడీ ఎంఎన్.రాణి, గ్రామ సర్పంచ్ సావిత్రి ఎంపీడీఓ సూర్యనారాయణ సిడిపిఓ బి అనంతలక్ష్మి సూపర్ వైజర్స్ పి. రాజశ్రీ, ఎస్. లీలావతి, సచివాలయ సిబ్బంది, గ్రామంలోని గర్భిణీ,బాలింతలు హాజరయ్యారు.

స్నేహితుడికి అర్ధరాత్రి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-కురుపాం : భౌతిక దాడిలో తీవ్రంగా గాయపడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన గౌడు శ్రీధర్(24) మృతదేహం సోమవారం రాత్రి పదకొండున్నర గంటలు కు కురుపాం చేరుకోగా స్నేహితులు ఊరు చివర నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి శ్రీధర్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ శోకసంద్రంలో మునిగిపోయారు. మిత్రుడు ఇక లేడని అంతా కన్నీరుమున్నీరుగా రోదించారు. తల్లితండ్రులకు, భార్యకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సరాయివలసలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మండలంలో సరాయివలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతు సేవ కేంద్రంలో నిర్వహించటం జరిగింది. ఇందులో రబీ 2023-24లో తీసిన మట్టి పరీక్షల ఫలితాలను రైతులకు తెలియచేసి నేలను సారవంతం చేయుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించటము జరిగినది, రైతులు కొంతమేర రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వేసుకోవటము వలన నేల ఆరోగ్యము పెంపొందించుకోవచ్చు, ఇప్పుడు వరి పంట ను ఆశించే పొడ తెగులను నివారణకు చిట్కాలు ప్రొపికొ నా జోల్ 50 బస్త్ర ఒక ఎకరానికి, అగ్గితెగులు నివారణకు ట్రై కొనజోల్ 120 గ్రాముల 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవలెను, వరి పంటను ఆశించే పీక పురుగు, ఆకుముడత నివారణకు 400 గ్రాముల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు తెలియచేశారు. అనంతరం రైతులుతో కలిసి క్షేత్ర పరిశీలన చేసి తెగుళ్ళ ను రైతులకు వివరించటం జరిగినది. కార్యక్రమములో గ్రామ పెద్దలు ,రైతులు వ్యవసాయ సహాయకులు సిహెచ్ త్రివేణి పాల్గొన్నారు.



కురుపాం : రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మిపురం మండలంలోవ ముఠాలోని చినవంకధార, వనకాబడి గ్రామాల్లో వ్యవసాయ అధికారులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, కంది, జీడిమామిడి, జొన్న పొలాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శన చేసి రైతులు సమస్యలు తెలుసుకుని పరిష్కారం తెలిపారు. డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రాజు ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.అనంత విహారి విస్తరణ విభాగం శాస్త్రవేత్త నిర్మల జ్యోతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కురుపం, ఆర్ శ్రీనివాస్ డీఆర్పీ ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి జి ఎల్ పురం, విఎఎలు పాల్గొన్నారు.

ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తమ్మిరెడ్డి శివ శంకర్

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : ఆంధ్ర ప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది వివరాల లోకి వెళితే తమ్మిరెడ్డి శివశంకర్ స్వగ్రామం మండలం లోని పెద బుడ్డిడి ఈయన కమర్షియల్ టాక్స్ అధికారిగా పనిచేసే స్వచ్ఛంద పదవీ విరమణచేసి జనసేన పార్టీలోచేరి కీలక పాత్ర పోషించారు. అయితే 2024 ఎన్నికల్లో ఆయన పెందుర్తి అసెంబ్లీ టికెట్ ను ఆశించారు అయితే టిక్కెట్ కోసం అన్ని ప్రయత్నాలు చేసుకున్నప్పటికీ కూటమి సీట్ల సర్దుబాటులో ఆయనకు తృటిలో తప్పిపోయింది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు అత్యంత సన్నిహితులైన నాయకులలో ఒకరిని చెప్పుకోవచ్చు వృత్తిరీత్యా విశాఖపట్నం లో స్థిరపడ్డారు ఈ సందర్భంగా పేద బుడ్డిడి గ్రామ పెద్దలు రేవళ్ల సీతారాం నాయుడు రేవళ్ల రామామూర్తి నాయుడు బలిమి వెంకటరమణ వంజరాపు దామోదర నాయుడు కొండబత్తుల కుమార్ జనసేన వీరమహిళ గొట్టాపు మంగ కూటమి నాయకులు యువకులు మండలం లోని జనసేననాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్ద చింతచెట్టు కూలి గంటపాటు నిలచిన ట్రాఫిక్

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం బొబ్బిలి ప్రధాన రాష్ట్రీయ రహదారిలో మంగళవారం ఉదయం సీతానగరం మండలం అప్పయ్య పేట గ్రామంలో చింతచెట్టు ఒకసారి కూల్పోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. పెద్ద ప్రమాదం కూడా తప్పింది. వాహనం దాటిన తర్వాత చెట్టు కూలడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. చెట్టు కూలి స్తంభం పై పడి విద్యుత్ స్తంభం విరిగి వైర్లు కిందకు పడ్డాయి. దీని వలన కూడా ఎటువంటి ప్రమాదం సంబంధించిన లేదు. గంటపాటు ఇరువైపుల కిలోమీటర్ పొడవున వాహనాలు నిలిచిపోయాయి. విద్యుత్ అధికారులు ,పోలీసు అధికారులు, స్థానిక ప్రజలు చొరవ తీసుకొని చెట్టును కొట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

వాడీ వేడిగా మండల సర్వసభ్య సమావేశం

- అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ప్రజాప్రతినిధులు మండిపాటు
- ఎపిఓ ప్రజాప్రతినిధులను తప్పుదారి పట్టిస్తున్నాడని పలువురు సర్పంచ్‌లు ఆరోపణ

విశాలాంధ్ర-సాలూరు: పాలక ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ మారదని ఈ విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంతమంది అధికారులు ప్రోటోకాల్ విస్మరించడంపై మండి పడ్డారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జి.రాములమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. వివిధ శాఖల ప్రగతి నివేదికను అధికారులు సభకు తెలియజేశారు.ముందుగా ఎంఈఓ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మనబడి-మనతోట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ పెంచేందుకు అనువుగా భూమిని చదును చేసి కూరగాయలు పెంచేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి నివేదికను డాక్టర్‌లు కాకుండా బాగువలస ఈఓ సభ ముందు ఉంచారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుంది ఇటువంటి సమయంలో జరిగే సమావేశానికి డాక్టర్ లు దుమ్మా కొట్టడం సరికాదని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ అసహనం వెళ్లగక్కారు. డాక్టర్‌లు సమ్మెలో ఉన్నందున హాజరుకాలేదని వైద్య సిబ్బంది తెలియజేశారు. వ్యవసాయ శాఖకు సంబంధించి వ్యవసాయ అధికారిణి అనూరాధ పండా మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాల వలన పంటలకు మేలు జరిగిందన్నారు. మండలంలో 29 వేల ఎకరాలకు ఈక్రాప్ జరిగిందన్నారు. ఈక్రాప్ నిర్వహించడంలో జిల్లాలో సాలూరు మండలం ప్రథమస్థానం అన్నారు.రెవిన్యూ శాఖకు సంబంధించి సివిల్‌సప్లై డిటి మాట్లాడగా రైతులకు 1(బి)లు రాకపోవడంతో బ్యాంక్ లలో తీసుకున్న పంట ఋణాలు రెన్యువల్ చేసేందుకు వీలుపడటం లేదని సర్పంచ్‌కు సభ దృష్టికి తీసుకువచ్చారు.విద్యుత్ అధికారులు గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించడం లేదని తోణాం సర్పంచ్ మువ్వల ఆదయ్య అన్నారు.గిరిజనసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శతశాతం సురక్షిత రహదారి కల్పించేందుకు వీలుగా సర్వే జరిపించామని ఏఈ సంతోష్ తెలిపారు. పెదపదంలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన జరిపేందుకు సిద్ధమైనప్పటికీ స్థానిక సర్పంచ్, ఎంపిటిసికి తెలియజేయకపోవడానికి గల కారణాలను తెలపాలని ఏఈ సంతోష్ ను వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ ప్రశ్నించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎపిఓ రామకృష్ణనాయుడు ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని శివరాంపురం, పారన్నవలస సర్పంచ్ లు జరజాపు మోహన్, చొంగలి లక్ష్మణలు ఆరోపించారు. సర్పంచ్‌ల సమ్మతి, అనుమతి లేకుండా కొన్ని తీర్మానాలు తయారుచేసి వాటిపై సంతకం పెట్టమని బలవంతంగా ఒత్తిడి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా సంతకాలు పెట్టని యెడల మీ పంచాయతీలో ఉపాధిహామీ పనులు గుర్తించడం జరగదని దీనితో గ్రామంలో ఉపాధి కూలీలకు పనిదినాలు లభించవని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.అధికారులు ఎవరూ ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు.ఫించన్ ల పంపిణీ లో వార్డ్ మెంబర్ కూడా కానీ తెదేపా కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు. వారితో లబ్ధిదారునికి పింఛన్ అందజేయడం సబబు కాదన్నారు. గ్రామపంచాయతిలో చర్చించి తీర్మానించిన అంశములను కాకుండా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు సూచించిన పనులను గుర్తిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన అనేకపనులను పూర్తిచేయాలని, ఉపాధిహామీ పనుల లావాదేవీలు చట్టప్రకారం సర్పంచ్‌ల ద్వారా చేపట్టడమే కాకుండా పనులకు బిల్లులు చెల్లింపు కూడా చేపట్టాలని కోరుతూ సర్పంచ్ లు అందజేసిన తీర్మానాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. పై అంశాలపై జిల్లాకలెక్టర్ దృష్టి సారించి ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, వైస్ ఎంపిపి సువ్వాడ గుణవతి, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

అర్థం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరాడ : అర్థం గ్రామపంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పి శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం వారంలో రెండు రోజులపాటు మంగళవారం బుధవారం మండలంలో మొత్తం నాలుగు రైతు సేవా కేంద్ర పరధి లో గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టటం జరుగుతుంది ఉదయం 8.30 గంటల నుండి 10 గంటల వరకు ఫీల్డ్ పరిశీలన తరువాత 10 గంటలకు రైతులతో రైతులు ఎదురుకొంటున్న సమస్యలపై సమావేశం పెట్టడం రెండవ పూట మధ్యాహ్నం 3 గంటలకు రెండవ గ్రామం సమావేశం పెట్టడం జరుగుతుంది అర్తం గ్రామం సమావేశం పెట్టడం జరిగింది రైతులు ఎక్కువ గా జింక్ సల్ఫేట్ మరియు బోరాన్ 50 శాతం రాయితీ పై రైతులకు వ్యక్తి గతంగా వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వాలి రైతులు వ్యవసాయ అధికారికి అడిగారు రైతుల ను ఉద్దేశించి వ్యవసాయధికారి పలు సలహాలు ఇచ్చారు ప్రత్తి పంట పరిశీలించి పచ్చ దోమ ఆశించ్చిందని దీని నివారణకు అసెపట్ మరియు మోనోక్రోటోఫోస్ మందులను మార్చి మార్చి పిచికారీ చెయ్యాలని చెప్పటం జరిగింది మరియు వరి లో జింక్ లోపం అధికంగా ఉందని దీని నివారణకు 400 గ్రామ్ ల జింక్ సెల్ఫేట్ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవది లో మరల పిచికారీ చెయ్యాలి అని.. ప్రతీ రైతు విధి గా తమ పొలాల ను ప్రతీ 4 సంవత్సరాలకు మట్టి నమూనా లను తీసి పరీక్షలు చెయ్యించి ఎరువులు వాడాలని చెప్పటం జరిగింది.. ఈ కార్యక్రమం అర్తం సర్పంచ్ గాజుల శ్రీనివాస రావు ఎల్ భావన వ్యవసాయ సహాయ కులు వ్యవసాయ అనుభంద శాఖ అధికారులు పాల్గొన్నారు.

జిపిఎస్ పాఠశాల గేటు పున:ప్రారంభించాలంటూ ఆందోళన

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : కించుమండ గిరిజన ప్రాథమిక పాఠశాల (జిపిఎస్)లో గేటును పునఃప్రారంభించి చిన్నారుల కష్టాలను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ రహదారిలో ఆందోళన చేపట్టారు. ఆ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడ్లారు. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు ఆనుకుని ఒకే దగ్గరగా ఉన్నాయన్నారు. బాలుర ఆశ్రమ పాఠశాలకు ప్రధాన గేటు ఉండగా, చిన్నారులకు ప్రత్యేకంగా మరో గేటు ఉండేది. ఆశ్రమ పాఠశాల యాజమాన్యం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో గేటును తొగించారని చెప్పారు. చిన్నారులు జాతీయ రహదారి మీదుగా పాఠశాలకు చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా గేటును పునః ప్రారంభించాలని వేడుకుంటున్న సంబంధిత ఆశ్రమ పాఠశాల యాజమాన్యం స్పందించడం లేదని చెప్పారు. నిత్యం వాహన రాకపోకలతో చిన్నారులు పాఠశాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి జిల్లా అధికారులు స్పందించి గేటు పునః ప్రారంభించి చిన్నారుల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంరక్షణకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రహరిని నిర్మించాం. రెండు పాఠశాలలు ఒకే పరిధిలో ఉండడంతో ప్రధాన గేటు ద్వారా పాఠశాలకు చేరుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెన్ను తెలిపారు.

యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలి : జాబ్ మేళాలో కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/టౌన్ : యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ మరియు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగి ఉద్యోగావకాశలు లేక ఇబ్బంది పడుతున్న యువతకు ఇదొక మంచి కార్యక్రమన్నారు. యువత ఎప్పుడూ చిన్న చిన్న లక్ష్యాలను కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పాలిటెక్నిక్,ఇంటర్,డిగ్రీ చదివిన వారు పెద్ద పెద్ద కంపెనిలలో ఉద్యోగాలు సాధించాలని ఆశించారు. బిఇడి, టిటిసి చేసినవాళ్లు డిఎస్ సి రాసి టీచర్ ఉద్యోగాలు సాధించాలని కలెక్టర్ అన్నారు. త్వరలో జిల్లాలో సుమారు రెండు వందల మందికి డి ఎస్ సి కోచింగ్ కూడా మొదలు పెడతామన్నారు. దేహదారుడ్యం ఉన్న యువత ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో చాలా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏదో ఒక సందర్భంలో ఆర్మీ సెలక్షన్స్ జరుగుతాయని అందులో సెలక్టఅయితే జీవితం సెటిల్ అయిపోతుందన్నారు. ఫిజికల్ టెస్ట్ లో సెలక్ట్ అయితే రాత పరీక్షలో ఉద్యోగం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్మీ సెలక్షన్ కి వెళ్లే అభ్యర్థులు ఫిజికల్ టెస్ట్ లో సెలెక్ట్ అయితే వారి కోసం అవసరమైతే రాత టెస్ట్ కి కోచింగ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ సెలక్షన్ లకు కూడా వెళ్లాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. అమెజాన్, విప్రో లాంటి పెద్ద కంపెనీలు కూడా మంచి జీతంతో అవకాశాలు కల్పిస్తున్నాయని కలెక్టర్ వివరించారు. ఆర్.ఆర్.బి, బ్యాంక్ టెస్ట్ లు రాసే వారికోసం అభ్యర్థులు కోరితే కోచింగ్ ఇప్పిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహనా కల్పించాలని అభ్యర్థి కోరగా, తప్పకుండా కల్పిస్తామన్నారు. జాబ్ మేళాకు వచ్చిన మహిళలకు మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. మెడికల్ ఫీల్డ్ లో ల్యాబ్ టెక్నీషియన్స్, నర్సింగ్ వంటి ఉద్యోగాలలో భద్రత ఉంటుందని, అగ్రికల్చర్ లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ సూచించారు. హొటల్ మేనేజ్మెంట్, బ్యూటీషియన్ లలో కూడా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న స్వచ్చతా హీ సేవా, స్వర్ణా%శీ%ధ్రప్రదేశ్ లో ప్రతీ ఒక్కరు భాగ్యస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. పట్టుదల, శ్రమ, కృషి ఉంటే సాధ్యం కానిది ఏది లేదన్నారు. యువత గొప్ప విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈజాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అవంతి ఫీడ్స్ లిమిటెడ్, జియంఆర్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపినీలు పాల్గొన్నారు. మొత్తం 543 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. 95 మంది ఎంపిక కాగా అందులో అవంతి ఫీడ్స్ లిమిటెడ్ కు 65, జియంఆర్ సెక్యూరిటీ సర్వీసెస్ కి 30 మంది ఎంపిక అయ్యారు. అరబిందో ఫార్మసీ మలి విడత ఎంపిక కార్యక్రమం చేపట్టనుంది. శాసన సభ్యులు విజయ చంద్ర, ప్రాజెక్ట్ ఆఫీసర్ అశుతోష్ శ్రీవాస్తవలు ఎంపికయిన వారికి ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు అశుతోష్ శ్రీ వాస్తవ, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి కె. సాయి కృష్ణ చైతన్య, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీ, ఐటిడిఎ, నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పాలకొండ : బెంగళూరులో ఈనెల 23, 24, 25వ తేదీలలో జరుగుతున్న 18వ, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ కాన్ఫరెన్స్, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం ఇవ్వాలని, అలాగే వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని. ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ అమరజిత్ కౌర్‌కి, కామ్రేడ్ ఎం.ఎల్.యాదవ్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కి,వినతి పత్రం సమర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్, (ఆర్‌టిసి) పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు పల్లి శెట్టి దామోదర్ రావు,ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు, భానుమూర్తి, నారాయణరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్య రాజు,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ నారాయణరావు, విజయనగరం జోనల్ సెక్రెటరీ బి కే మూర్తి,విజయవాడ జోనల్ సెక్రెటరీ వై శ్రీనివాసరావు, కడప జోనల్ సెక్రెటరీ ఎన్.రాజశేఖర్, కడప జొన్ల అధ్యక్షులు కే.కృష్ణకుమార్, కోనసీమ జిల్లా కార్యదర్శి జి చిరంజీవి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డిఎల్ రాజు, చిత్తూరు జిల్లా కార్యదర్శి స్వామి, నెల్లూరు జిల్లా కార్యదర్శి రవి, జోనల్ క్యాషియర్ తాతాలు, రాష్ట్ర,జోను, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ చైర్మన్‌కు అభినందనలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం

మంగళవారం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవులను నియమిస్తూ జాబితాను విడుదల చేసింది. రాష్ట్ర యం ఎస్ ఎం ఈ చైర్మన్‌గా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్‌ను నియమించింది. ఈయన చైర్మన్‌గా నియామకం కావడంతో పార్వతీపురం నియోజకవర్గం సమన్వయకర్త ఆదాడ మోహన్‌రావు, నాయకులు పిన్నింటి.జయకృష్ణ, రెడ్డి కరుణ, పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పైడిమారమ్మ వారాల పండుగ

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ అమ్మవారి వారాల పండుగను మంగళవారం రైతులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అందరూ వనంగుడికి వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండేలా, పంటలు బాగా పండాలని రైతులు మొక్కు తీర్చుకున్నారు.

వలసబల్లేరులో పొలం బడి

విశాలాంధ్ర-కురుపాం : మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మండలంలోని వలసబల్లేరులో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కరం తెలిపారు.పంటల్లో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పాటించీ పంటలు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందాలని సూచించారు. నవధాన్యాలు సాగుపై రైతులు దృష్టిసారించాలని సూచించారు.పంటలు దిగుబడులు గూర్చి పురుగులు తెగుళ్ళు నివారణ గూర్చి మార్కెటింగ్ గూర్చి వివరించారు. విత్తనాలు, మంచి ఆరోగ్యకరమైనా పంటలు కోసం రసాయన ఎరువులు తగ్గించి మంచి ఆహారోత్పత్తులను పండించాలన్నారు. రకాల పంటలు వేసుకోవాలి పంటల నమోనాలు ఎటిఎంఎ గ్రేడ్‌లు వేసుకోవాలి అని వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎం కిసాన్, రైతు భరోసా గూర్చి వివరించటం జరిగింది వివిఎ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సొట్టడివలస ఉపాధ్యాయుడు నివేదిక

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో సొట్టడివలస గ్రామంలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయుడు విధులకు గైరహాజరపై ఉన్నతాధికారులకు నివేదించామని చిలకలగడ్డ ప్రధానోపాధ్యాయులు సైమన్ తెలిపారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి రొంపిల్లి పంచాయితీ సొట్టడివలస గ్రామంలో విధుల దుమ్మా అనే వార్తపై సందర్శించి ఉపాధ్యాయుడుపై విచారణ చేపట్టానన్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయుడు ఆగస్టు 15వ తేదీన రోడ్డు ప్రమాదం జరిగి గాయాలు పాలయ్యాడని అయితే ఆ విషయం తెలియజేయకపోవడం వల్ల కొద్దిగా ఇబ్బందులు ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. అయితే కేవలం 7 రోజులు మాత్రమే పాఠశాలకు విధులకు హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఈ విషయం ఉన్నతాధికాలకు నివేదించామని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో కష్టపడ్డ వారికే పదవులు

కూటమిలో ప్రతిభకు దక్కిన గౌరవం

టూరిజం సభ్యులుగా కిల్లు రమేష్నాయుడు ట్రైకర్ సభ్యులుగా కూడా కృష్ణారావులకు దక్కిన పదవులు

విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో టిడిపి అధిష్టానం అసలు సిసలైన కార్యకర్తలకు అగ్ర తాంబూలం ఇచ్చింది. తొలివిడతగా ప్రకటించిన 99 మందికి నామినేటెడ్ పదవు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేటాయించింది.దీనిలో సామాజిక న్యాయాన్ని అన్ని వర్గాలకు న్యాయం చేసి గెలుపునకు కృషిచేసిన, నాయకులను, కార్యకర్తలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు కేటాయించడం జరిగింది.వారిలో బిజెపి నాయకులైన కూడా కృష్ణారావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ సభ్యులుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నియమించింది.అలానేపాడేరు నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల్లో ప్రథమ స్థానంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా కిల్లు రమేష్ నాయుడుణి ప్రకటించినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల కూటమి ప్రభుత్వంలో మార్పులు చేర్పుల్లో భాగంగా పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలిచేటటువంటి సర్వేలు చెప్పినప్పటికీ అభ్యర్థిని ఆఖరి క్షణంలో మార్చటం వలన పాడేరు నియోజకవర్గం ఓటమిపాలైంది. అయినప్పటికీపార్టీ బలోపేతానికై నిరంతరం కృషి చేసి పార్టీ క్యాడర్ ని సమన్వయ పరిచి పార్టీ అభివృద్ధికై కష్టపడిన కిల్లు రమేష్‌నాయుడుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం బోర్డ్ సభ్యులుగా నియమించడంపై నియోజకవర్గంలో ఉన్న ఎన్డీఏ కూటమినాయకులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగాపార్టీ కోసంకష్టపడినప్రతి వ్యక్తికి సముచిత స్థానం దక్కుతుందని పార్టీ అభివృద్ధికిఅందరూ కష్టపడిపనిచేయాలనినియోజకవర్గం ముఖ్య నాయకులు అయినటువంటి తెలుగుదేశం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ అన్నారు. అంతేకాకుండా నిస్వార్థ కార్యకర్త నాయకులు కూడాపార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా కూడా సురేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డు సభ్యులుగా నియమితులైన కిల్లు రమేష్‌నాయుడుకి, కూడా కృష్ణారావుకి ఫోన్‌ద్వారా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఫ్రీ స్కూల్, యాక్టివేట్ స్కూల్‌ను ఎమ్మెల్యే శిరీషదేవి సందర్శన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని రామవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభకు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి హాజరయ్యారు ఆ గ్రామ సభ అనంతరం ఆ సభ వద్ద ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ఉత్సవాలు సందర్భంగా పౌష్టికాహార స్టాల్, ఫ్రీ స్కూల్ యాక్టివిటీ స్టాల్ లను ఎమ్మెల్యే సందర్శించారు. ఆ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీకి ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం చేయడం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ పౌష్టికాహారం గురించి అదే విధంగా ఫ్రీస్కూల్ యాక్టివిటీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగలక్ష్మి, సూపర్వైజర్ వెంకటలక్ష్మి , ప్రథమ్ ఐటీసీ జిల్లా కోఆర్డినేటర్ పవన్, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్స్, ఏఎన్ఎమ్స్, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

పీఎం జన్‌మన్‌పై అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి: గూడెం కొత్త వీధి మండలం లక్కవరపుపేట పంచాయితీ కొత్తపాలెం, సురవరం గ్రామాలలో పీఎం జన్ మన్ కార్యక్రమం పై స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీలో నేరేళ్ల బంధ, పెదకొండ, కొత్తపాలెం,సురవరం గ్రామాలను పిఎం జన్ మన్ పథకానికి ఎంపిక చేయటం జరిగిందని అన్నారు. పీఎం జన్ మన్ పథకం యొక్క ఉద్దేశాన్ని వివరించి గ్రామంలో పథకం ద్వారా ఏర్పాటు చేయబడి పనులను గురించి అడిగి తెలుసుకుని పనులను గుర్తించటం జరుగుతుందన్నారు. పీఎం జన్ మన్ పథకం పీవిటీజిలకు గొప్ప సువర్ణ అవకాశం అని, ఈ పథకం ద్వారా రోడ్లు, పాఠశాలలు, విద్యుత్ మంచినీరు, ఇలా అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పి వి టిజి గ్రామాలలో అభివృద్ధి సంక్షేమానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో అప్పలరాజు పాల్గొన్నారు. ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కంకిపాటి రామారావు, ఎన్డీఏ కూటమి నాయకులు శెట్టి రామారావు, కంకిపాటి వీరభద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అలసత్వం వద్దు : సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : విధినిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొండసబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు మంగళవారం మధ్యాహ్నం ఆయన మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీవీ సీతారామయ్య, డిప్యూటీ తహశీల్దార్ ఆర్ ఫకీరు, వీఆర్వోలతో పలుఅంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన ధ్రువపత్రాలు సకాలంలో ఇవ్వాలని అన్నారు. అలాగే ఉన్నత అధికారులకు పంపాల్సిన నివేదికలుసకాలంలో వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

మంచి ప్రభుత్వం కాదు... ముంచే ప్రభుత్వం

వంద రోజులలో ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదులి మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు.వందరోజుల్లో ఒక్క సంక్షేమ పథకం కూడా అమలుచేయలేదన్నారు.మంగళవారం తన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేరోజు 65 లక్షల మందికి పింఛన్ పంపిణీ చేశామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతుందన్నారు.పింఛన్ పంపిణీ ఇంతకుముందు చేయలేదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం పింఛన్ లను అధికారులతో దిగ్విజయంగా పంపిణీ చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం సిగ్గులేకుండా కార్యకర్తలను పంపించి పంపిణీ చేస్తుందన్నారు. ధాన్యం డబ్బులు ఇచ్చామని కూటమి ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.2014-19 లో తెదేపా ప్రభుత్వం 960 కోట్ల మేర ధాన్యం బకాయిలను వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెల్లించామని గుర్తుచేశారు.ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని బకాయిలను చెల్లించాలని చెప్పారు.డిఎస్సీ నిర్వహిస్తామని,యాభై వేల పైచిలుకు ఖాళీలున్నాయని వాటిని రెండు విడతలగా భర్తీ చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు 16 వేలతో డీఎస్సీ ని ప్రకటించిందన్నారు.అందులో పదివేల పోస్టులకు వైకాపా ప్రభుత్వం హయాంలోనే ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు.వాటికి అదనంగా మరో ఆరువేలు కలిపి హడావుడి చేస్తున్నారన్నారు.ఈ డీఎస్సీ మెగా డిఎస్సీ కాదని దగా డీఎస్సీ అని అన్నారు.ఆకలి తీర్చడానికి అనేక సంస్థలు పనిచేస్తున్నాయని అందులో ప్రభుత్వరంగంలో పనిచేసే సంస్థ అన్నా క్యాంటీన్ అన్నారు.అన్నా క్యాంటీన్ ల ఏర్పాటు ను కూడా సంక్షేమ పథకం అని చెప్పుకోవడం సరికాదన్నారు.ఇటీవల వరదల సమయంలో చాలా స్వచ్ఛంద సంస్థలు బాధితులకు భోజనాన్ని అందించి ఆకలి తీర్చాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కేంద్రప్రభుత్వం పెట్టిన చట్టమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దీనిపై దుష్ప్రచారం గావించి చట్టాన్ని రద్దు చేశారన్నారు. భూ పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో వాడారన్న కారణం తో చట్టాన్ని రద్దు చేశారన్నారు. చట్టంలో లోపాలుంటే మోడీని అడగాలన్నారు. వరదబాధితులు ధర్నా చేస్తుంటే పోలీసులతో తరుముతున్న ప్రభుత్వం మంచి ప్రభుత్వమా అని ప్రశ్నించారు.నిత్యవసరాల ధరలు అధికంగా పెరుగాయన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజులలో 87 శాతం పైగా పథకాలను అందించామన్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయన్నారు.ఇరవై లక్షల ఉద్యోగాలు,మూడువేల నిరుద్యోగభృతి ఇస్తామన్నారని గుర్తుచేశారు.వందరోజులలోఇవ్వలేకపోవచ్చు కానీ ఎప్పుడు ఇస్తారో తెలపాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు ఎంపిపి రాములమ్మ,వైస్ ఎంపిపిలు రెడ్డి.సురేష్,సువ్వాడ గుణవతి,సర్పంచ్ లు ఆదయ్య,మోహన్, పలువురు సర్పంచ్ లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రైతు ముందుకు సాంకేతిక పరిజ్ఞానం

విశాలాంధ్ర-పాచిపెంట : వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిటకు తీసుకువెళ్లడానికి మరియు సాగు సమస్యలు తెలుసుకుని పరిష్కరించుకోవడానికి రైతుల సలహాలు సూచనలను గ్రహించి వికసిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా మండల అభివృద్ధి ప్రణాళిక తయారీకి పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. గురువు నాయుడుపేట మోసూరు గ్రామాలలో మంగళవారం క్షేత్ర సందర్శన జరిపి క్షేత్రస్థాయిలో ఉన్న సాగు సమస్యలను చీడిపీటలను గుర్తించి రైతు సమావేశాలలో చర్చించి మంచి నిర్ణయాలను తీసుకోవడానికి ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉపయోగపడు తుందని తెలిపారు. అనంతరం మట్టి నమూనా ఫలితాలను రైతులు అందజేసి విచక్షణ రహితంగా ఎరువులు వాడకూడదని తెలిపారు. మట్టి నమూనా ఫలితాల ఆధారంగా వాడుకుంటే ఖర్చు తగ్గడమే కాకుండా సమతుల ఎరువులు పోషకాలకు అందుతాయని నేల ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రకృతి సేద్య ప్రతినిధులు తిరుపతి నాయుడు సూర్యారావు జిల్లేడు కషాయం తయారీ మరియు ఉపయోగాలను వివరించారు. జిల్లేడు కాషాయం పోషకాలమయిమని తయారీ కూడా అతి సులువైనదని కాబట్టి రైతులందరూ తయారు చేసుకుని వాడుకోవాలని కోరారు. అనంతరం రైతులు తమకు స్ప్రింక్లర్లు తార్పాలిన్‌లు ఆయిల్ పాం మొక్కలు వ్యక్తిగత వ్యవసాయ పరికరాలు పశువుల షెడ్లు మరియు వేరుశనగ విత్తనాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ మరియు బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న స్వచ్ఛత హీ సేవా, పలు ప్రభుత్వ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని 35 గ్రామపంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత నిస్తూ నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.గత8రోజులుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలు సూచనలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సకాలంలో ప్రభుత్వము తెలిపిన ఈవెంట్లను అప్లోడ్ చేస్తున్నామని,గ్రామాల్లో . ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ అధికారులుగా నియమించబడి పర్యవేక్షణ చేస్తున్నారని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తిరుపతిరావు, మనోహర్, పీటర్ పాల్, శ్రీనివాసరావులు,శశిభూషణరావు, మురళి, సంతోష్ కుమార్, కామేశ్వరరావు,రమేష్, సుధారాణి, ధనలక్ష్మి, గౌరేశ్వరి,వెంకటనాయుడు, మోహనరావు,పద్మావతి, గౌతమి, రజిని, జెరూష, అశోక్, రోహిణి, సాయి ప్రియాంక,పైడిరాజు, శంకరరావు తదితరులతోపాటు సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో మన మంచి ప్రభుత్వం కూడా జరుగుతుందన్నారు. దీంతో పాటు స్వచ్ఛంధ 2047 క్యూ ఆర్ కోడ్ యాప్ ద్వారా అందరి వివరాలను నమోదు చేస్తున్నారు. దీంతో పాటు పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన పలు అంశాలను అప్ లోడ్ చేస్తున్నారు.

పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల కేంద్రంలో పాలమామిడి పంచాయతీ బందవీధి సెక్టారు కొంతలం అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలు, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు తీసుకోవలసిన పోషకాహారం మరియు జాగ్రత్తలు, 1000 రోజుల పోషణ గురించి, బాల్యవివాహాలు, పోషణ బీ పడాయి బి కోసం తల్లులకు అవగాహన కల్పించినట్లు సిడిపిఓ సువర్ణమ్మ తెలిపారు అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ మెంబరు, స్కూల్ ఉపాధ్యాయులు హాజరు అవ్వడం జరిగింది. మరియు సెక్టార్ సూపర్వైజర్‌లు విజయలక్ష్మి మిగతా సెక్టార్ సూపర్వైజర్ ఎస్.సత్యవతి, ఎం.లక్ష్మి, పద్మావతి, లక్ష్మీ మణికుమారి, అంగన్వాడి కార్యకర్తలు జి.ఎం.ఎస్.కే. ఆశ తల్లులు అందరూ హాజరయ్యారు.

ఎంఎస్ ఎంఈ కార్పొరేషన్ చైర్మన్‌కు జనసేన నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన మొదటి విడత నామినేటెడ్ పోస్టులు భర్తీ ఉత్తర్వులు జారీ లో జనసేన పార్టీ నుంచి ఎపి ఎంఎస్ ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా జనసేన ప్రధాన కార్యదర్శి తమ్మి రెడ్డి శివశంకర్ ను నియమించిన సందర్భంగా కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి కద్రక మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

నియోజకవర్గం జనసేన నాయకులు : నేరెడబల్లి వంశీ అధికారి అనిల్‌కుమార్, వారణాసి శివ కుమార్త్రా,డేల.శ్రీరాముల నాయుడు గొట్టాపు.శివ ప్రసాద్, పల్లి శ్రీకాంత్, దత్తి శంకర్‌రావు కోమటపల్లి.వెంకీ,బుక్కురు.గౌరీ శంకర్,ప్రేమ్ కుమార్ ,సంబంగి.సింహాచలం, త్రినాద ఆచారి, పండా రవి, పండా మురళి, దుర్గప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ.. అదే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-పాలకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వేమూరి హరగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని, విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్ యొక్క ఆవశ్యకతను తెలియజేసి ప్రతి విద్యార్థి జాతీయ సేవ పథకంలో భాగస్వాములు కావాలని యిప్పటినుండి సేవాగుణం అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల సీనియర్ అధ్యపకులు పైల శంకర్రావు మాట్లాడుతూ విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత చదువులు చదవాలన్న ఉద్యోగాల్లో స్థిరపడాలన్న ఎన్ఎస్ఎస్ లో చేరడం వల్ల విద్యార్థులలో సర్దుకుపోయే తత్వం అల పరచుకొని వివాద రహితులు గా ఉంటారు అని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అప్పారావు మాట్లాడుతూ1969 లో మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా ఏర్పాటైన ఎన్ఎస్ఎస్ అప్పట్లో కేవలం యూనివర్సిటీలకే పరిమితమై ఉండేదని,ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్థాయి వరకు అంచలంచలుగా విస్తరించిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు విజయ్ కుమార్ నాయుడు వృత్తివిద్య అధ్యాపకులు విజరాజ్ గిరిబాబు రవిశంకర్ ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

24.6 కేజీల గంజాయి పట్టివేత

ఒకరు అరెస్ట్... రెండు ద్విచక్ర వాహనాలు సీజ్

విశాలాంధ్ర-సాలూరు: మండలంలో జీగిరాం కూడలి వద్ద మంగళవారం ఉదయం రెండు ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న 24.6 కేజీల గంజాయిని పట్టుకొని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. మోటారు బైక్, స్కూటీలో గంజాయి తరలిస్తుండగా మోటారు బైక్ నడుపుచున్న వ్యక్తి పట్టుబడగా స్కూటీని నడుపుతున్న వ్యక్తి వాహనాన్ని విడిచి పారిపోవడం జరిగిందన్నారు. పట్టుబడిన నిందితుడిని విచారణ చేయగా తనపేరు సుశాంత్ బంక అని ఒడిషా రాష్ట్రం పొట్టంగి బ్లాక్ గంగరాజ్పూర్‌కు చెందినవాడినని తెలిపారన్నారు. నిందితుడిని మీడియా ముందు హాజరుపర్చారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపించామన్నారు. తప్పించుకొని పారిపోయిన వ్యక్తిని పట్టుకొనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గంజాయి అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయంఉన్నదో కేసు దర్యాప్తులో తెలుస్తుందన్నారు. గంజాయి సరఫరా చేసే వారి వివరాలతో పాటు వినియోగించే వారి వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభయారణ్యంలో అక్రమార్కులు...!

నిషేదిత ప్రాంతాల్లో చేపల వేట... చోద్యం చూస్తున్న అధికారులు....

విశాలాంధ్ర-దేవీపట్నం : మత్స్య సంపదతో కళ కళాడుతున్న గోదావరి తీరం ఇప్పుడు మాఫియా చేతిలో పడి నలిగి పోతుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందు దవలేశ్వరం నుంచి భద్రాచలం నిజామాబాద్ ఆదిలాబాద్ వరకు జిల్లాల గూండా గోదావరి ఎగువ వరకు వందల కొద్దీ రకాల మత్స్య సంపదతో కళ కళాడుతూ ఉండేది. అయితే పోలవరం ప్రాజెక్టు పుణ్యమా అని మత్స్య సంపద ఉనికికే పెను ముప్పు దాపురించింది. దేవీపట్నం మండలం పోశమ్మ గండి వద్ద గోదావరి నదికి అడ్డుగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో భాగంగా కాపర్ డ్యామ్ నిర్మించిన విషయం విధితమే. అయితే కాఫర్ డ్యామ్ నిర్మాణం లో పోశమ్మ గుడి నుంచి ఎగువన మంటూరు వరకు నీరు నిల్వ ఉండి నిండు కుండను తలపిస్తుంది. అయితే మత్స్య సంపద అపారంగా ఉన్న ఈ నదిలో గత మూడేళ్ల నుంచి శీరమీను (అతి చిన్న చేప)పిల్లలు నుంచి కేజీలకు పైగా చేపలను వలలతో వేటాడి ఎగువ ప్రాంతాలైన ఒరిస్సా విశాఖ లతో పాటు కాకినాడ వంటి ప్రాంతాలకు కొందరు మనుష్యులను పెట్టి తరలించేస్తున్నారు. ఈ వ్యవహారం లో దళారుల జేబుల్లోకే లక్షలు రూపాయలు చేరుతున్నాయంటే ఇక్కడ చేపల వ్యాపారం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం అవుతుంది. నక్కపల్లి (తుని)కాకినాడ కొవ్వూరు తదితర ప్రాంతాల నుంచి సుమారు 50కి పైగా పడవలు వందలు కొద్దీ వలలు అధిక సంఖ్యలో వేటగాళ్లు గోదావరి తీరం వెంబడి చేపల వేటను నిరాటంకంగా సాగిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రాంతం నుంచి ఎగువ పాపికొండల వరకు నేషనల్ పార్క్ అభయారణ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ చేపల వేట నిషేధం అమలులో ఉంది. అయినా చేపల వేట యదేచ్ఛగా సాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదే పరిస్థితులు కొనసాగితే గోదావరి నదిలో అంతరించే దశలో ఉన్న మత్స్య సంపద పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మత్స్య సంపదను భావి తరాలకు అందించాల్సి ఉంది.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం పూర్వజన్మ పుణ్యం : ఎమ్మెల్యే శిరీష దేవీ

విశాలాంధ్ర-ఎటపాక : ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం పూర్వజన్మ పుణ్యం మని ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. ముందుగా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం వద్ద స్వర్గీయులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నెల్లిపాక గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పురుషోత్త పట్నం గ్రామం వద్ద తెలుగుదేశం పార్టీ రూపకర్త స్వర్గీయులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మఠం భాస్కర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ప్రజావేదిక సభలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి నా చేతుల మీదుగా ఆవిష్కరించబడటం పూర్వజన్మలో నేను చేసుకున్న పుణ్యమని, అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్, సర్పంచ్ రుక్మిణీ, వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వర రావు, టిడిపి నాయకులు నలజల శ్రీకాంత్, బచినేని శ్రీకాంత్, గడేశుల రంజిత్, తదితరుల పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బలిజిపేట : రైతులు మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని, అప్పుడే సమతుల్య పోషకాలు పంటకు అందుతాయని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర తెలియజేశారు. మండలంలోని పొలం పిలుస్తుంది రా కార్యక్రమంను ఎంఎల్‌ఏ విజయ్‌చంద్ర ప్రారంభం చేశారు. ఈకార్యక్రమంకు సంబంధించి పోస్టర్‌ను ఎమ్మెల్యే, జిల్లా వ్యవసాయఅధికారి రాబర్ట్ పాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు కలసి ఆవిష్కరించారు. గ్రామంలో పొలాలను పరిశీలించడం జరిగింది అందులో తెగులు మరియు పురుగు లను పరిశీలించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సాగును, వాళ్ళు తయారు చేసిన జిల్లేడు కషాయం, తూటి కడ కషాయం, ద్రవ జీవామృతం స్టాల్స్‌ని పరిశీలించడం జరిగింది. వెటర్నరీ డిపార్ట్మెంట్ వారు మెడికల్ క్యాంపును నిర్వహించారు. రైతులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఎల్‌ఏ విజయ్ చంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్, జిల్లా రిసోర్స్ సెంటర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శారద, మూడు మండల వ్యవసాయ అధికారుల, హార్టికల్చర్ ఆఫీసర్, వెటర్నరీ డాక్టర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్, రైతులు పాల్గొన్నారు.

కాంక్రీట్ గోడ నిర్మాణం ఎత్తు తగ్గించాలి : పెదవలస గ్రామస్తుల ఆవేదన

విశాలాంధ్ర-జీకే వీధి : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎన్ హెచ్ ఈ 516 రహదారి ఇరువైపులా రోడ్డు అడుగుభాగం నుండి పది అడుగులు ఎత్తు కు కాంక్రీట్ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దీని ఎత్తు వలన సుమారు 30 కుటుంబాలు ల నివాస గృహాలకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందనీ పెదవలస గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మేరకు కాంక్రీట్ గోడ నిర్మాణం ఎత్తు తగ్గించేలా సమస్య పరిష్కరించాలని పెదవలస గ్రామస్తులు మండల తహసీల్దార్ కుమార స్వామికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన మండల తాసిల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ పెదవలస గ్రామానికి బుధవారం పర్యటించి కాంక్రీట్ గోడ నిర్మాణం పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేద వలస గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమం వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం

తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : సంక్షోభం నుంచి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని పరుగులు తీయించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ శాసనసభ్యురాలు, తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో కొత్తపాలెంలో నిర్వహించిన మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బొర్ర నాగరాజు, విజయ రాణి, కిల్లు రమేష్ నాయుడు, కొట్టగుల్లి రమేష్ నాయుడు, లు జన సైనికురాలు, ఆ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ లతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 151 సీట్లు ఇచ్చి వైకాపాకు అధికారం కట్టబెడితే గడచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారన్నారు. నవరత్నాల పేరుతో సర్వం దోచుకున్నారన్నారు. పెన్షన్ పెంపు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విడతల వారీగా అమలు చేస్తామని మాట మార్చిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నియంతలా పరిపాలన చేసి వై నాట్ 175 అనే నినాదంతో ప్రతిపక్షం లేకుండా చేయాలనే లక్ష్యంతో ప్రజలను మరో మారు మోసం చేయాలని చూడడమే గాక, అండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి రాష్ట్ర ప్రజల భూములను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూసిన వైకాపాకు సార్వత్రిక ఎన్నికలలో కనీస ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. ఆ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు పరుగులు పెట్టించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులలోనే ఇచ్చిన హామీలలో 50% హామీలు పూర్తి చేయడం శుభపరిణామం అన్నారు. మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేయడం, సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు పెంచడమే గాక ఇచ్చిన హామీ ప్రకారం ముందు మూడు మాసాలకు సంబంధించిన మూడు వేల రూపాయలు కలిపి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో పెన్షన్ లబ్ధిదారులందరికీ ఏడు వేల రూపాయల చొప్పున సామాజిక పెన్షన్ అందించిన ఎన్డిఏ ప్రభుత్వం అన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అని ప్రగల్ బాలు పలికిన జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రతి హామీపై మాట తప్పాడన్నారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని పార్టీలకు అతీతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. తెదేపా జనసేన, బిజెపి ఉమ్మడి ఎజెండాతో ముందుకు వెళుతున్న శుభ సందర్భంలో నిధుల కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీలలో ఒకేరోజు గ్రామసభల తీర్మానాలు చేయించి చరిత్ర సృష్టించిన ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా పక్కదోవ పట్టించి ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టిన ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రమంతా ఎన్డీఏ కూటమి సునామీలో కొట్టుకుపోయినప్పటికీ అరకు పాడేరు స్థానాలలో మన్య ప్రాంత ప్రజలంతా వైకాపా నుంచి శాసనసభ్యులను గెలిపించు కుంటే శాసనసభలో ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన శాసనసభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోవడాన్ని ఈ సందర్భంగా ఆమె తప్పు పట్టారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు బహుమతిగా అందించాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి ఏ ఒక్క అధికారి, ఉద్యోగి హాజరు కాకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారి వంద రోజులు పూర్తి అయినా ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోవడం పై ఆమె ఆగ్రహించారు. చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి కళాశాల అధ్యాపకులతో కలసి దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా అరకు పార్లమెంటు కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, సాగిన బాలకృష్ణ, జన సైనికురాలు దివ్యలత, ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, కొత్తపాలెం పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

పలగర్రలో మన మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని పలగర గ్రామంలో మనమంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌ఏ బోనెల విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దీనిలో సచివాలయం కార్యదర్శి, సచివాలయం సిబ్బంది ప్రతీ ఇంటి ఇంటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం ఈ100రోజులు పరిపాలన, అభివృద్ధి గూర్చి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మజ్జిఅప్పారావు, అరుకు పార్లమెంట్ కార్య దర్శి. టీడీపి. సీనియర్ నాయకులు శంబానగౌరునాయుడు. దామోదర సత్యంనాయుడు అరుకు పార్లమెంట్ రైతు ఉపాధ్యాక్షులు. వావిలాపల్లి రామకృష్ణ అరకు పార్లమెంట్ యువత కార్యదర్శి తదితరులు అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో 'యాక్సెస్ టు జస్టిస్'

విశాలాంధ్ర-బెలగాం : కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎ.శ్యామ్‌ప్రసాద్ బాల్య వివాహాలు, బాల కార్మికులు, పిల్లల అక్రమ రవాణా నిర్మూలనపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో 'యాక్సెస్ టు జస్టిస్' ప్రోగ్రాం & అప్ హెూల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోభిక, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జి. కేశవనాయుడు, యాక్సెస్ టు జస్టిస్ ప్రోగ్రాం జిల్లా కో-ఆర్డినేటర్ పొగిరి రాజశేఖర్, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, జిల్లా విద్యా అధికారి, జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, జిల్లా పోలీసు శాఖ, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ సేవ పథకం దినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-బెలగాం : జాతీయ సేవ పథకం దినోత్సవ సందర్భంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు తెర్లి రవికుమార్, డి.తవిటినాయుడు, ఎస్.శ్రీనివాస రావు, అధ్యాపకులు సత్యనారాయణ, లక్ష్మణరావు, రామకృష్ణ, అధ్యాపక, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహారంతో రక్తహీనత నివారణ : సిడిపిఓ నీలిమ

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: పోషకాహారంతోనే రక్తహీనత నివారణ సాధ్యపడుతుందని సీడీపీవో నీలిమ చెప్పారు. మండలంలోని సొవ్వా క్లస్టర్ పరిధిలోని ఒడియవలస అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహార ప్రదర్శనను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతానికి ప్రత్యేకంగా పోషకాహార కల్పనకు చర్యలు చేపడుతుందని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, కిశోర్ బాలికలు, చిన్నారుల ఆరోగ్యాల మెరుగుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారాన్ని పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణతో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శ్రీమతి మిరియాల శిరీష దేవి సూచనలమేరకు వడ్డిగూడెం సచివాలయ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మండల జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులలో సాధించిన సంక్షేమం, అభివృది గురించి ప్రజలకు అందించిన పథకాలు అమలు జరిగినవి వివరించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీలో 16.437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం, పెన్షన్ ఒకేసారి1000 పెంచి 4000రూ" పెన్షన్ ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికి 7000 వేల రూపాయలు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి 4.408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమం చరిత్ర. ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నాం 1674.47 కోట్లు , ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నాం. స్థానిక సంస్థలకు రూ " 1452 కోట్లు ఇచ్చి పంచాయితీలకు ప్రాణం పోశారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించడం జరిగిందని 5 రూ " లకే అన్నం పెట్టే 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకేసారి గ్రామసభ నిర్వహించి రికార్డు సృష్టించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ఘనత మన ప్రభుత్వానికి దక్కింది, మనరంపచోడవరం నియోజకవర్గంలో నాలుగు చోట్ల అన్నా క్యాంటీన్లను సెలక్షన్ చేయించడం జరిగిందని త్వరలోనే రంపచోడవరం-2, గోకవరం-1 చింతూరు-1 హెడ్ కోటర్ లో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉంటారని ఏర్పాటు చేయడం జరుగుతుందని , పోలవరం ప్రాజెక్ట్ వల్ల వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న గ్రామాలన్నిటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సర్వే కాని ఇండ్లకు పూర్తిస్థాయిలో సర్వే చేపిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సుబ్బారావు, ఎస్ డి సి , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి రాజు, సీనియర్ అసిస్టెంట్ యం చినబాబు, కళాశాల సిబ్బంది,ఎన్డీఏ కూటమి మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమాన్ని పట్టం పంచాయతీ అమనగిరి గ్రామంలో మంగళవారం మండలంలోని అన్ని శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు పాల్గొన్నారు. ముందుగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో పూలమాల వేస్తూ బొక్కలతో ఆహ్వానించారు. సభాధ్యక్షులు హుకుంపేట ఎంపీడీవో ఆర్ వెంకటరావు ఆధ్వర్యంలో ఈ

సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందిస్తూ వందరోజులు పూర్తయిన సందర్భంగా ప్రజా వేదిక ఏర్పాట్లు చేసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటు న్నామని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన వైపు తెలుగుదేశం ప్రభుత్వం నడుపు తుందని ఆయన కొనియాడారు. పంచాయతీకి నిధులు లేనప్పుడు కూటమి ప్రభుత్వం సుమారు 950 కోట్లు విడుదల చేసిందన్నారు. లోటు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా చేస్తూ పరిపాలన అంది స్తున్నారు అన్నా రు. వరద బాధితులకు. అటు అమరావతి,పోలవరం ప్రాజెక్టులకు నిర్మాణానికి శ్రీకారం చుట్టే విధంగా పాలన సాగుతుందన్నారు. బడుగు బలహీన నిరుపేదలకు అన్న క్యాంటీన్లు170 ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే ఉచిత భోజనం సౌకర్యం అందిస్తున్నమన్నారు. హెచ్ పి సిఎల్, ఐటి తదితర పరిశ్రమ కంపెనీలను పెట్టుబడుకు ఆహ్వానిస్తూ రాష్ట్రంలో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నమన్నారు.13 వేల కోట్లు రాష్ట్రం లో బడ్జెట్లో ఉన్నప్పటికీ అన్ని విధాలుగా ఆదుకు%శీ%టూ సుపరిపాలన అందిస్తున్న మన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం 12 వేల కోట్లు ఇస్తూ నిర్మాణానికి సహకరి స్తుందన్నారు. ఇంత మారుమూల ప్రాంతంలో ప్రజావేదిక ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకొ నేందుకు ఇంత అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మహిళలకు ఉచిత గ్యాస్ బండలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జి సివేరి దొన్నుదొర, స్థానిక సర్పంచ్ కించాయి కృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర తులసిరా వు, తెలుగుదేశం పార్టీ కోశాధికారి వంతల నాగేశ్వరరావు సర్పంచులు బాకూరు వెంకటరమణరాజు, బాలన్న, నాయకులు శంకర్, సంతోష్, బొంజుబాబు, పంచాయతీ రాజ్ ఏ ఈ ఎస్ సంజీవరావు,ట్రైబల్ వెల్ఫేర్ ఏ ఈ ధృవకుమార్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణారావు, ఎంఈఓ సోమేలి చెల్లయ్య,సిడిపిఓ సిహెచ్ బాలమణి దేవి, మండలంలోని అన్ని శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 1594 పాఠశాలల్లో మనబడి మన తోట కార్యక్రమం నిర్వహణ : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : పాఠశాలల ప్రాంగణాలను పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ స్కూల్స్ గా మార్చడంతో పాటు పాఠశాలలలో ప్రదేశాల్లోఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సేంద్రీయ విధానంలో కూరగాయలు, ఆకుకూరలు పండించడం కోసం జిల్లాలోని 15 94 పాఠశాలల్లో మనబడి మన తోట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు .ఇప్పటికే దీనికి సంబంధించి జట్టు ఫౌండేషన్ సహకారంతో శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సేంద్రియ వ్యవసాయం, ప్రకృతివ్యవసాయం, రసాయనిక ఎరువులు వాడకంలేని వ్యవసాయ సాగును పెంచడానికి పిల్లల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించుటకు పకృతి, పర్యావరణం పట్ల ఆసక్తి, అవగాహన కల్పించుటకు మనబడి మనతోట కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా జిల్లాలో గల 1594 పాఠశాలలకు గాను 1272 పాఠశాలలలో ఈపథకం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పెంచడం కోసం 10 రకాలకూరగాయలు, 5 రకాల ఆకుకూరల విత్తనాలు గల కిట్లను పాఠశాలలకు అందించడం జరిగిందని తెలిపారు. మనబడి మనతోట నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 149 ఉపాధ్యాయులకు జట్టు ట్రస్టు ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. మనబడి మనతోట ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకంలో వినియోగించడం జరుగుతుందన్నారు. దీనిపై పిల్లల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.సోలారు ప్యానెళ్లు, ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు, ప్లాస్టిక్ రహితం గా తీర్చిదిద్దడం, వేస్ట్ మేనేజ్మెంట్, వ్యర్థాల నిర్వహణ వంటివి చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సాంప్రదాయ విధానాలను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, పిఎంయు నోడల్ అధికారి పున్నపు లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జిల్లాల్లోని అన్ని వర్గాలు వారు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర ఏ2047కు సంబంధించి క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయమని ఆయనపిలుపునిచ్చారు. జిల్లాలోని పత్రికా విలేకరులు అందరు కూడా తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలను నమోదు చేయాలన్నారు.

మాదలింగి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వంపై ఇంటింటికి ప్రచారం

విశాలాంధ్ర-కొమరాడ : నాగవల్లి ఆవల ఉన్న మాదలింగ పంచాయతీ మాదిలింగి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై టిడిపి మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదేశాల ప్రకారం మంగళవారం మాదలింగి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం మంచి మనసున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని నిరూపించబడిందని నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న, 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేసారని, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 రూపాయలు లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని తెలియజేశారు రానున్న రోజుల్లో ప్రతి పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయనున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాదిలింగి సర్పంచ్ తుమరాడ కళావతి పంచాయతీ కార్యదర్శి కిషోర్ డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాస్ వెల్ఫేర్ అసిస్టెంట్ సింహాచలం గ్రామంలో ప్రజలు పాల్గొన్నారు.